అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955



సంపుటి : 17 సంచిక : 195 | 23-08-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

- తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లు
- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
- దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు
- బిహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్ప చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుం డటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో



# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

- పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా

వివరాలు 2లో..

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్



2 లో..

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.




# కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

- కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్యూర్టీ లేదు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు

వార్త 2లో

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు.

2 లో..



# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది

# ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

2 లో..

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు.



# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం ,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.





2 లో..

# బిజెపి అధ్యక్షుడి అరెస్ట్ దుర్మార్గం

బిజెపి అంటే ఎందుకంత భయం
ప్రభుత్వంపై బండి విమర్శ

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు



తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు



### బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

### కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్యూర్టీ లేదు

### మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ– రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ–ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ–ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు–ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ–ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు–ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ–ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ–ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ–ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ–ఆర్ వైఖరులను టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

### భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు

### వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

### పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ

### అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం

### హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం

### విచారణ నాలుగు వారాలకు వాయిదా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు–ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

### ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

### అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

### ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు– చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు– చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు– డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

### తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

### యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు

### ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు– కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేస్తున్నట్లు– చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు– ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు– చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడి అరెస్ట్ దుర్మార్గం

హైదరాబాద్,

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు.

# అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

## మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ

**అమరావతి,**

అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

# ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

## దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు

**రాజమహేంద్రవరం,**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉంది. తెల్లవారుజామున అధికారులు రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. స్కూళ్లకు కూడా పలు ప్రాంతాల్లో సెలవులు ఇచ్చారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నట్లు- హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు వెల్లడించారు. సాయంత్రానికి బ్యారేజీకి 14 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశమున్నట్లు- ఆయన తెలిపారు. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 14.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. గోదావరి నదీపాయలు వశిష్ఠ, వైనతేయ, గౌతమి నదీపాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పి. గన్నవరం మండలంలోని నాలుగు లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వరద ఉద్ధృతి దృష్ట్యా ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు తహసీల్దార్ సెలవులు ప్రకటించారు. వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉండటంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# డికెకు సిఎం పదవి దక్కేనా?

## నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి అంతుచిక్కని కాంగ్రెస్ తీరు



**బెంగళూరు,**

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷- నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపో తున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై-నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు- పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

## భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



**హైదరాబాద్,**

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజామకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# ఏ ఒక్కరి పెన్షన్ తొలగించలేదు

## వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన మంత్రి

**అమరావతి,**

ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలను ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిప్పికొట్టారు. అవన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేస్తూ పెన్షన్ల విషయంలో ఎలాంటి తొలగింపులు లేవన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారం చేపట్టి 15 నెలలు కావొస్తోందని.. ఈ వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం 65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోందని.. దమ్ముంటే ఆధారాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదరికం నుంచి ప్రజలు బయటకు రావాలని ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటు-న్న చాలామంది సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. భర్త చనిపోతే భార్యకు కూడా పెన్షన్ ఇస్తున్నామని.. కానీ, అనర్హులకు పెన్షన్లు రావని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ కోసం చాలామంది నమోదు చేసుకున్నారని.. అందుకే 80 వేల మందికి నోటీ-స్ ఇచ్చామని అన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే తిరిగి పెన్షన్ వస్తుందని స్పష్టం చేశారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశమని వెల్లడించారు. 9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని..7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు- మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు. 20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# పిఠాపురంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

## మహిళలకు చీరెలు పంపిణీ చేసిన నాగబాబు సతీమణి











**కాకినాడ,**

పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ పాల్గొని వ్రతమాచరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన చీరలు, పసుపు, కుంకుమ కిట్లను ఆమె పంపిణీ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

**కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్ప పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు.**

మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్




వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# ఘనంగా చౌడమ్మ పెద్దమ్మ బోనాల ఉత్సవాలు

**చిట్యాల. ఆగస్టు 22 అక్షర కణం (ప్రతినిధి)**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో చౌడమ్మ పెద్దమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క యాదవ కుటుంబం చౌడమ్మ పెద్దమ్మ లకు నైవేద్యాలు సిద్ధం చేసి ఊరేగింపులతో డోలు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పోతురాజులు పాల్గొని వారి ఆట విన్యాసాలతో పలువురిని అలరించారు.



# అంబులెన్సులు ఆకస్మికంగా తనిఖీ

**మంగపేట, ఆగస్టు 22 ( అక్షర కలం )**

: మండలంలోని మంగపేట, చుంచుపల్లి, 108, 102 అంబులెన్సులను ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్ శుక్రవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్సు లలో అత్యవసర పరిస్థితులలో క్షత గాత్రులకు ప్రథమ చికిత్స కోసం అందించే మందులు, పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఉంచుకోరాదని, ఏ ఆపద వచ్చినా సంబంధిత పరికరాలు, అత్యవసర మందులు, ప్రాణ వాయువు అన్ని పని చేసేలా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం వాహన పనితీరు, సిబ్బంది హాజరు, మందుల వివరాలు, రికార్డులులను పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయంలో సమాచారం అందిన వెంటనే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అత్యవసర వాహనాల కార్యనిర్వాహ అధికారి రాజ్ కుమార్ ,అంబులెన్సు సింబ్బంది ఈఎంటీ ఎడ్ల నరేష్, లోహిత, మంజుల, పైలెట్లు రాజేశ్వర్, భాస్కర్, రాజేష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేతలు

**హైదరాబాద్,**

మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ- మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ- సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు- పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ-ఎల్‌ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

# లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం

**ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన**

**తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**

**న్యూఢిల్లీ,**

లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది.భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశా మన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు- సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ-వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ- అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు-.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

# మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో కట్టడాలు

**ఫిర్యాదుతో స్పందించి కూల్చివేసిన హైడ్రా**

**సుమారు 400 కోట్ల విలువ భూమికి ముక్తి**

**హైదరాబాద్,**

హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణజలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు- రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్‌ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు- సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు- చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు- హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్‌ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు

**ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ లక్ష్మీశ**

**విజయవాడ,**

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు- నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశా) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు- చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటు-వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు- పరీక్ష కేంద్రంలోకి అనుమతించకుండా ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేయాలని, విధ్యుత్ కు ఎటు-వంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటు-వంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు-చేసినట్లు- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ- సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీత, ÷జైన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్షిమా నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

**మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్,**

మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ



ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.



## పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

### పాకిస్థాన్? జట్టు భారత్?కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం

### కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం

పాకిస్థాన్?తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీ?లో భాగంగా పాకిస్థాన్? జట్టు భారత్?కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్?లో భారత్?ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్?- పాకిస్థాన్? అంతర్జాతీయ మ్యాచ్?లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్? ఛార్టర్? ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్?లో భాగంగా పాకిస్థాన్?లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్- పాకిస్థాన్? మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న



దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్?- పాక్ మ్యాచ్? జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్



రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్? కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్?లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

## సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

### అజిత్ అగార్కర్? కాంట్రాక్ట్? మార్చిన బీసీసీఐ

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం




గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్,



హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ?ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్?ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్?ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్?ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కొహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్?ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కొహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.




# భువి నుంచి దివికి.. భూటాన్!



**‘సంవత్సరానికోసారి భూటాన్ వెళ్లగలిగిన వారు ఈ భూమ్మీద అదృష్టవంతులు’ అంటారు ఓల్గా. ఆ అదృష్టాన్ని వెతుక్కుంటూ ముప్పై నుంచి అరవై అయిదేళ్ల వయసున్న మరో పదకొండుమంది మహిళలతో కలిసి వారంరోజుల భూటాన్ యాత్రకు బయల్దేరాను.హైదరాబాద్‌లో ఫ్లయిట్ ఎక్కి, రెండున్నర గంటల తర్వాత వెస్ట్ బెంగాల్‌లోని ‘బాగ్ డోగ్రా’లో దిగి.. జీప్‌లో మూడు గంటలు ప్రయాణించాక.. ఇండియా %-% భూటాన్ సరిహద్దు చేరుకున్నాం. రెండుదేశాలను వేరుచేసే విభజన రేఖను చూడటం నాకిదే మొదటిసారి. నేను నిల్చున్న ఆ రెండడుగుల నేలకు.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఒకవైపు ప్రపంచంలోనే అతి తక్కువ జనసాంద్రత కలిగిన ఆకలీ అలజడులూ లేని చిన్నదేశం మరో వైపు ఉన్నాయన్న ఆలోచనే నాలో భావోద్వేగాన్ని కలిగించింది. బోర్డర్ మీదే ‘ఆన్-అరైవల్ వీసా’ తీసుకుని, ఎదురుగుండా ఉన్న పక్క దేశపు హెూటల్‌కు చేరుకున్నాం. అక్కడే భోజనం చేసి నిద్రపోయాం.**

## థింపూ యాత్ర

ఉదయాన్నే మా బస్ డ్రైవర్ ‘సంగీ వాంగీ’, టూర్ గైడ్ ‘నోర్బూ’ మమ్మల్ని ‘కుజూ జంపోలా’ (గుడ్ మార్నింగ్) అని పలకరించాక.. అందరం మినీ బస్‌లో భూటాన్ రాజధాని థింపూ బయల్దేరాం. మామూలుగా బోర్డర్ నుంచి థింపూ వెళ్లడానికి అయిదు గంటలు చాలు. కానీ, ముందురోజు వర్షానికి కొండరాళ్లు దొర్లడంతో మా ప్రయాణం మందకొడిగా సాగింది. కనుచూపుమేరా దూది పింజల్లా మేఘాలు. నిటారుగా ఆకాశాన్నంటుతున్న పొడవైన చెట్లు. నల్లటి పాము మెలికల్లాంటి తారురోడ్డు. ప్రయాణం నయన ప్రియం అయినపుడు.. కాళ్లు మాత్రం కుదురుగా ఉంటాయా! అరవైలలో ఉన్నవాళ్లు కూడా ఇరవైలలోకి దూకేశారు. పాటలు, డ్యాన్సులు, నవ్వులు, కేరింతలు. వాంగ్ వేసిన సడన్ బ్రేక్‌తో ఈలోకంలోకి వచ్చిపడ్డాం. ‘ఏంటా!?’ అని దిగి చూస్తే.. రోడ్డుకు అడ్డంగా పెద్దపెద్ద బండరాళ్లు. రోడ్డు ‘సాఫ్’ చేయడానికి చాలా టైమ్ పడుతుందన్నారు. రూటు మార్చి, బస్సు థింపూ చేరేసరికి ఇంకో రెండుగంటలు ఎక్కువ పట్టింది. అలా మొదటిరోజు మొత్తం ఒక ‘రోడ్ ట్రిప్’లా ముగిసిపోయింది.



## చలో డోర్ డెన్మా..

రెండోరోజు ఉదయమే థింపూకి దక్షిణం వైపు ఉన్న బుద్ధుడి విగ్రహం ‘డోర్ డెన్మా’ చేరుకున్నాం. 169 అడుగుల ఎత్తుతో బంగారు పూతతో ఉన్న భారీ కంచు విగ్రహం అది. మేఘావృతమైన ఎత్తయిన కొండల మధ్య నీరెండ తాకిడికి పసిడికాంతులతో మెరిసిపోతున్న బుద్ధుణ్ని చూడటానికి రెండు కళ్లూ చాలలేదు. పాలనురగలాంటి మేఘాలు బుద్ధుణ్ని ఆలింగనం చేసుకోవడానికి చేతులు చాపుతున్నాయా? లేక ఆ బుద్ధుడే మేఘాల్లోకి చొచ్చుకుపోతున్నాడా!? అన్నట్టున్న ఆ తథాగతుడి రూపాన్ని చూసి తరించడమే తప్ప.. వర్ణించనలవి కాదు. అసంకల్పితంగా వజ్రాసనం వేసుకుని కాసేపు ధ్యానముద్రలోకి వెళ్లి పరిసరాల్ని మర్చిపోయాను. ఎవరో తట్టి లేపితే అక్కణ్నుంచి మెట్లెక్కి లోపలికి వెళ్లాను. మిరుమిట్లు గొలిపే బంగారుపూతతో చేసిన.. లక్షకు పైగా ఉన్న బుద్ధుడి మినియేచర్ విగ్రహాలను చూసేసరికి మతిపోయింది. అక్కణ్నుంచి దగ్గర్లోనే జరుగుతున్న థింపూ శెచు పండుగ సంబురాన్ని చూడటానికి వెళ్లాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లో మూడురోజుల పాటు జరిగే అతిపెద్ద ఉత్సవం అది. మేం వెళ్లిన తేదీల్లో ఆ వేడుక రావడం.. నిజంగా మా అదృష్టమే! బౌద్ధ సన్యాసుల ప్రార్థనలు, నృత్య ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ. పసిపిల్లల నుంచి పండుముసలి వరకు.. వేలాదిమంది రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో, పుష్పాలంకరణలతో ఆడుతూ పాడుతూ ఉంటే.. పూలసింగిడి నేల మీదికి దిగి నాట్యం చేస్తున్నట్టుగా అనిపించింది. ఇంతలో సన్నని తుంపర్లతో కూడిన జల్లు మొదలయింది. అన్ని వేలమంది ఉన్నా కూడా ఎక్కడా గోల, తోపులాట లేకుండా క్రమశిక్షణతో ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.

## ‘సింప్లీ’ సూపర్బ్

అక్కణ్నుంచి సింప్లీ భూటాన్ మ్యూజియం చేరుకున్నాం. లోపల చుట్టూ గుడిసెలాంటి దాంట్లో మమ్మల్ని కూర్చోబెట్టి చిన్నకప్పుల్లో సంప్రదాయ వైన్ సర్వ్ చేశారు. మ్యూజియంలో ఒక్కో అర దాటుతుంటే.. అక్కడి గ్రామీణ జీవన విధానం, వంటగది సామాన్లు, ఆహారపు అలవాట్ల గురించి వివరించాడు నోర్బూ. తర్వాత మాకు అల్పాహారం వడ్డించి, సంప్రదాయ నృత్యాన్ని ఏర్పాటుచేశారు. కాసేపయ్యాక మేం కూడా వారితో జతకలిసి చిందులు వేశాం. మా తర్వాతి డెస్టినేషన్.. పునాఖా. రెండుగంటల ప్రయాణం. “పదినిమిషాలు నడవగలిగిన వాళ్లు రండి, సస్పెన్షన్ బ్రిడ్జ చూడొచ్చు” అని చెప్పాడు నోర్బు. ఓ కిలోమీటర్ నడిచి రంగు రంగుల జెండాలు కట్టిన సన్నటి పొడవైన సస్పెన్షన్ బ్రిడ్జ్ దగ్గరికి చేరుకున్నాం. ఉక్కు, చెక్క పలకలతో నిర్మితమైన ఆ వంతెన ఎక్కగానే ఒకలాంటి స్ప్రింగ్ మూమెంట్‌తో భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ వంతెన కిందుగా పారే నది పేరు.. పోచు. దీన్ని తండ్రి నది అనీ, మరొకచోట పారే మోచు (భూటాన్‌లోని అతి పెద్ద నది)ని ‘తల్లి నది’ అని అంటారట. ఈ పోచు-మోచుల సంగమ నది.. ‘పునా సంగ్ చూ’ కూడా చూశాం.అక్కడ బస్సెక్కగానే “ఇప్పుడు మిమ్మల్ని ఒక అద్భుతమైన చోటికి తీసుకెళ్తున్నాం. అక్కణ్నుంచి మీకు కదలాలని కూడా అనిపించదు” అని ఊరించసాగాడు నోర్బూ. అదేంటా అన్న ఎక్జయిట్మెంట్‌లో ఉండగానే బస్సు ఆగింది. పొలోమంటూ దిగి తలోదిక్కూ పోయాం. ‘డోచులా’ అనే పర్వత మార్గంలో మంచు ఆవరించిన నూట ఎనిమిది ‘స్మారక స్థూపాల’ వరుస ఎంతో మనోహరంగా కనిపించింది. వాటి మీదున్న రంగురంగుల కళాత్మక నిర్మాణాల నుంచి కన్ను తిప్పుకోవడం అసాధ్యం. ఇది థింపూ-పునాఖా రహదారిపై ఉంది. ఇక్కడే బొటానికల్ పార్క్, లఖాంగ్ అనే మోనాస్ట్రీ కూడా చూశాం.



### అదిగదిగో.. హిమాలయం


అక్కణ్నుంచి వెనుదిరిగి, ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నా మనసు, కళ్లూ పారాచూట్‌లాగా విచ్చు కున్నాయి. ఆకుపచ్చ, నీలి, తెలుపు రంగుల్లో తైలవర్ణ చిత్రరాజంలా కనిపించాయి హిమాలయాలు. చిన్నప్పటి నుంచి వాటి గురించి గొప్పగా చదివీ చదివీ, వినీవినీ ఎప్పుడెప్పుడు చూస్తానా!? అని ఉవ్విళ్లూరిన ‘ది గ్రేట్ హిమాలయాస్’ ఒక్కసారిగా కళ్లెదుట కనిపించేసరికి నా గుండె లయ తప్పింది. ఎదురుగా ఉన్న మెట్లమీద కూర్చుని వాటి అందాలను చూస్తూ ఎంతసేపు గడిపానో? పాలనురుగు, లేత, ముదురు నీలి రంగుల టైఅండ్‌డై చీరలా, జలతారు పరదాల్లాగా పరుచుకుని గాలికి రెపరెపలాడుతున్నట్టు కనిపించే ఆ హిమవన్నగాన్ని ఏకాంతంగా చూస్తుంటే ఏదో తెలియని అవ్యక్తాను భూతి, దగ్గరితనం, ఇంకేదో గుబులు. ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేం. ఆ భారమైన క్షణాలను వదిలి రావడం అంత తేలికేం కాదు. తరువాతి రోజు ‘పారో’ సిటీకి బయల్దేరాం. దారిలో రోడ్డుకు ఇరువైపులా అమ్ముతున్న కూరగాయలను ఆసక్తిగా చూస్తూ, మక్క కంకులను కొనుక్కుని తింటూ పునాఖా జాంగ్ దగ్గర కాసేపు ఆగి, భూటానీయుల సంప్రదాయ దుస్తులను అద్దెకు తీసుకుని.. వేసుకుని.. ఫొటోలు దిగాం. దగ్గర్లో ఉన్న రెండు ‘బౌద్ధ మోనాస్ట్రీ’లను దర్శించుకున్నాం.మా చివరి పాయింట్ ‘టైగర్స్ నెస్ట్’. పారో వ్యాలీకి ఎదురుగా ఉన్న క్లిఫ్ సైడ్‌లోని మఠం. ఇదే బౌద్ధుల పరమ పవిత్ర దేవాలయం. వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు. లోపల ‘బౌద్ధ దేవత’ కొలువై ఉంటుంది. ఈ దేవతే భూటాన్‌కు బౌద్ధాన్ని పరిచయం చేసిందని అంటారు. ఆరో రోజు ఓ ఇంట్లో భూటాన్ సంప్రదాయ వంటకాలను రుచి చూశాం. ఇంట్లోకి వెళ్లగానే ఒక అందమైన స్త్రీ చిరునవ్వుతో వెల్‌కమ్ డ్రింక్ ఇచ్చింది. భూటాన్‌లో మొదటిసారి ఆరోగ్యకరమైన వెజ్, నాన్ వెజ్ వంటకాలతో కూడిన ‘స్థానిక భోజనం’ చేశాం. చివరిగా పెరట్లో కాసిన ఆపిల్‌కాయల ముక్కలు తిని, స్వచ్ఛమైన గాలిని హృదయం నిండుగా పీల్చుకుని.. ఆమెకు కృతజ్ఞతలు చెప్పుకొని బయటికి వచ్చాం. అప్పుడు చెప్పాడు నోర్బు మాకు.. ఆమె అతని భార్య అని, అది అతని ఇల్లే అని. “ముందు ఎందుకు చెప్పలేదు!?” అంటే.. “మీరు భోజనం ఎలా ఉందో చెప్పాక చెబుదామనుకున్నా!” అని చెణికాడు.



“భూటాన్ అందమైన దేశం, ఆనందకరమైన దేశం అంటున్నారు కదా.. ఎప్పుడూ ఇలాగే ఉంటుందా!?” అన్న నా ప్రశ్నకు నోర్బు జవాబు..“ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా ఉన్నాం. ఈ మధ్యనే తలుపులు తెరిచి పర్యాటక దేశంగా మారాం. కానీ, ఈ మధ్య వెలుస్తున్న కొత్త కట్టడాలు, నిర్మాణాలు, పర్యాటకుల సందడి చూస్తుంటే.. మాకూ కొంత ఆదుర్దాగానే ఉంది. ఏం అభివృద్ధి జరుగుతుందో, ఎంత విధ్వంసం అవుతుందో!” అతని స్వరంలోని సన్నని విషాద జీర అర్థమై, ఏం మాట్లాడాలో తెలీక మౌనాన్ని ఆశ్రయించి.. అతనికి ‘కద్రిన్ చేలా (వీడ్కోలు)’ చెప్పి.. దివి నుంచి భువికి తిరుగు ప్రయాణం అయ్యాం.

## రాజువయ్యా..

ఇక్కడ అడుగడుగునా రాజు, అతని కుటుంబం ఫొటోలు కనిపిస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండటం వింతేం కాదు కానీ, ఇళ్లు, హెూటళ్లు, దుకాణాల్లో ఎక్కడ చూసినా అవే ఫొటోలు. ఇంత స్వీయారాధన ఏంటా!? అనుకున్నాను. కానీ భూటాన్ ప్రజల హాపినెస్ ఇండెక్స్ చూశాక.. వారికి రాజు పట్ల ఉన్న ప్రేమ అర్థం అయింది. భూటాన్ రాణి ‘జెత్సునా పెమా’ ఒక విలక్షణమైన, దృఢమైన మహిళ. స్త్రీవాద ఉద్యమాలతోపాటు, శిశు సంరక్షణకు పాటుపడే అనేక అంతర్జాతీయ సంస్థలలో ఆమె క్రియాశీలకంగా పనిచేస్తున్నది.



అక్షర కలం
తెలుగు దినపత్రిక






## ఇది నా తొమ్మిదేళ్ల కల

విజయరామరాజు టైటిల్‌రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఈ చిత్రం ఈ నెల 29న థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.ఇది తన తొమ్మిదేళ్ల కల అని, మా టీమ్ చేసిన ఆరేళ్ల హార్డ్ వర్క్ 29న అంతా చూడబోతున్నారని, ఒక డెబ్యూ డైరెక్టర్‌కి ఎంత ఫ్రీడమ్ ఇవ్వాలో అంతకంటే ఎక్కువే తనకు నిర్మాత ఇచ్చారని, హీరో విజయరామరాజు ప్రాణం పెట్టి పనిచేశారని, ఈ సినిమా టీమ్ వర్కనీ, సాంకేతికంగా సినిమా అద్భుతంగా ఉంటుందని దర్శకుడు విక్రాంత్ రుద్ర చెప్పారు.ఈ సినిమానే తమను ముందుకు తీసుకెళ్లిందని, తన కెరీర్‌లోనే ఇది బెస్ట్ మూవీ అని హీరో విజయరామరాజు అన్నారు.





## కథే హీరోగా ఆత్మకథ

జెమినీ సురేశ్, అఖిల నాయర్ జంటగా 'ఆత్మకథ' పేరుతో ఓ చిత్రం రూపొందుతున్నది. శ్రీనివాస్ గుండ్రెడ్డి దర్శకుడు. వారాహి ఎంటైర్టైన్మెంట్ ప్రై.లిమిటెడ్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం గురువారం హైదరా బాద్‌లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి హీరో జెమినీ సురేశ్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి క్లాప్ ఇవ్వగా, టి.ప్రసన్నకుమార్, జెమినీ కిరణ్ కెమెరా స్విచాన్ చేశారు. సినిమా బాగా రావాలని, మంచి విజయం సాధించాలని అతిథులంతా ఆకాంక్షించారు. '18ఏండ్ల నా కల నేటికి నెరవేరుతున్నది. ఒక మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నాను. ఆ అవకాశం ఈ 'ఆత్మకథ' చిత్రంతో దక్కింది.' అని జెమినీ సురేశ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో భాగమైనందుకు కథానాయిక అఖిల సంతోషం వెలిబుచ్చారు. కథే ఈ సినిమాకు హీరో అని, జెమినీ సురేశ్, సమ్మెట గాంధీ ఈ కథకు రెండు పిల్లర్స్ వంటివారని దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి తెలిపారు. ఇంకా సమ్మెట గాంధీ, సంగీత దర్శకుడు శ్రేయాస్ కూడా మాట్లాడారు. బలగం విజయలక్ష్మి, చిన్న, ధనరాజ్, తాగుబోతు రమేశ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎం.వి.గోపి.

## హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా వస్తాయి..

'పరదా చాలా కొత్త కథ. తెలుగు సినిమాలోనే కాదు.. ఇండియన్ సినిమాలోనూ ఇది అరుదైన కథ. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఒక ఛాలెంజ్‌గా అనిపించింది. ప్రీమియర్స్ చూసిన చాలామంది నేను కళ్లతోనే కాదు, బాడీ లాంగ్వేజ్, వాయిస్‌తో కూడా యాక్ట్ చేయగలనని అంటుంటే చెప్పలేనంత ఆనందమేసింది.' అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు.ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'పరదా'. ప్రవీణ్ కాంద్రేగుల దర్శకుడు. శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మాతలు. నేడు(శుక్రవారం) ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం అనుపమ విలేకరులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'ఒక యాక్టర్‌కి ఇలాంటి హానెస్ట్‌గా తీసిన సినిమాలు అరుదుగా దొరుకుతాయి. నేను ఎంతో కనెక్టయిన కథ ఇది.



## యువతరానికి నచ్చే కథతో

టి.డి.ఆర్ సినిమాస్ సంస్థ తొలి ప్రయత్నంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటైర్టైనర్ షూటింగ్ ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. హీరోహీరోయిన్లు పవన్ కేసరి, కావ్యా కల్యాణ్‌రామ్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ ఇవ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి, గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్‌రెడ్డి స్క్రిప్ట్‌ని దర్శకుడు కుంచెం శంకర్‌కి అందించారు. ఈ సినిమాలో నటిస్తున్నందుకు హీరోహీరోయిన్లు పవన్ కేసరి, కావ్య కల్యాణ్‌రామ్ ఆనందం వ్యక్తం చేశారు.శంకర్ మంచి కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారని, విజయ్ బుల్గానిన్ అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చారని నిర్మాతలు తలారి దినకరణ్‌రెడ్డి, తలారి హేమావతిరెడ్డి అన్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని, ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తామని దర్శకుడు తెలిపారు. సంగీతదర్శకుడు విజయ్ బుల్గానిన్ కూడా మాట్లాడారు. సుగుణ, సుప్రియ, దివిజ ప్రభాకర్, మోయిన్ తదితరులు ఇతర పాత్రధారులు.



## భద్రకాళి స్వరాలాపన

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న పవర్‌ఫుల్ ఎంటైర్టైనర్ 'భద్రకాళి'. అరుణ్ ప్రభు దర్శకుడు. రామాంజనేయులు జవ్వాజీ నిర్మాత. సెప్టెంబర్ 19న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నదని వారు అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఈ సినిమా తొలిపాటను విడుదల చేశారు. 'మారెనా..' అంటూ సాగిన ఈ ప్రేమగీతాన్ని భాష్యశ్రీ రాయగా, విజయ్ ఆంటోనీ స్వరపరిచారు. అభిజిత్ అనిల్‌కుమార్ ఆలపించారు. యువతకు నచ్చేలా ఈ పాట చిత్రీకరణ సాగింది. విజయ్ ఆంటోనీ 'మార్గన్' చిత్రాన్ని తెలుగులో విడుదల చేసిన ఏషియన్ సురేశ్ ఎంటైర్టైన్మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో విడుదల చేస్తున్నది. వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: షెల్లీ కాలిస్ట్, సమర్పణ: విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోని.



# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి.. ఖమ్మం పోలీస్ కమిషనర్..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు. గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు పోర్టల్ లో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు,నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలి. వర్షంకాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్ తో పాటు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. పశువులు, కోతులు, కుక్కలు గణేష్ మండపాలలోకి రాకుండా నిర్వాహలు బాధ్యతలు తీసుకోవాలి..గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి..సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. .మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. . గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. .గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.. గణేష్ మండపాల వద్ద వెలిగించే దీపాల విషయంలో తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్, తదితర కారణాల వల్ల ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల ఇసుక మరియు నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. . గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. .విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు..మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా కి సమాచారం అందించాలి.మున్సిపల్, పోలీస్ శాఖ నిర్దేశించిన ప్రాంతాలలో విగ్రహాలు నిమజ్జనం చేయాలి.

## అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర.. డిఆర్డిఓ శ్రీనివాస్



మంగపేట, ఆగస్టు 22 ( అక్షర కలం ) :

గ్రామాలలో పలు అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని చెరుపల్లి, బోరు నర్సాపురం గ్రామాలలో పనుల జాతరను డిఆర్డిఓ శ్రీనివాస్ మంగపేట ఎంపీఓ పొదిల్ల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మేకల షెడ్డు, పశువుల షెడ్డు నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి ఉపాధి హామీ పథకంలో అత్యధిక పని దినాలు చేసిన కూలీకి, దివ్యాన్గులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఎపీఓ అంకుష్ , పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో పెరిగిపోతున్న రుణభారం

### రైతులు భరించబోరు : కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి

నలగొండ,ఆగస్టు,22 ( అక్షర కలం )

ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో హామీ నిలబెట్టుకోలేనందున బ్యాంకుల్లో రైతుల యొక్క పంట రుణం పెరిగిపోతుందని, పెరిగిపోతున్న రుణ భారాన్ని రైతులు భరించబోరని ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కాసాల వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షలతో పాటుగా బ్యాంకుల్లో పెరిగిన వడ్డీ డబ్బులు కలుపుకొని మొత్తం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయమై రైతుల పక్షాన తమ పోరు ఆపబోమన్నారు.నల్గొండ అసెంబ్లీ కన్వీనర్ బిక్షమాచారి, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్స్ బొమ్మకంటి సైదులు పులకరం బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయవద్దు

### యూరియా సరఫరాపై రైతుల సమక్షంలో చర్చకు సిద్ధం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని, కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయ్యవద్దని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహజంగానే ఆగష్టు నెలలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. యూరియా కొరత ఉందని, అడిగినంత కేంద్రం సరఫరా చేయలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కృత్రిమ కొరత సృష్టించడం వల్లనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లో 12.47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని, 10.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను విక్రయించారని అన్నారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభమైందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మంలో గత ఏడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరగలేదని, యూరియా వాడకం మాత్రం 3 వేల టన్నులు అదనంగా విక్రయించారని వ్యవసాయాధికారులు చెబుతున్నారని అన్నారు. ఈ యూరియా ఎక్కడుందని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్‌లో ఉందా, లేక అవసరం ఉన్నా లేకపోయినా రైతులు కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా బ్లాక్ మార్కెట్, మాఫియా ఉంటుందన్నారు. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత్రించలేదన్నారు. రసాయనిక ధరలు పెరిగినా యూరియా బస్తాను రూ.266 రూపాయలకే కేంద్రం ఇస్తోందన్నారు. 2300 రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తోందన్నారు. ఈ యూరియాను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయలేక చేతులెత్తేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ 11 ఏండ్లలో యూరియా కోసం రైతులు క్యూలో నిల్చున్న పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నచ్చిన జిల్లాలో, ప్రదేశంలో కేంద్రం చేసిన యూరియా సరఫరాపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అవసరానికంటే ఎక్కువగా యూరియాను విక్రయించారా లేదా అన్నది తుమ్మల సమాధానం చెప్పాలన్నారు. మార్క్‌ఫెడ్‌పై ప్రభుత్వానికి నియంత్రణ లేదన్నారు. ప్రయివేట్ వ్యాపారులను నియంత్రించలేకపోయారని విమర్శించారు. దీని వల్ల యూరియా కృత్రిక కొరత ఏర్పడిందన్నారు. దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఏదో సాకు చూపుకుంటూ మోదీ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్రం ఎంత సరఫరా చేయాలో, ఎంత సరఫరా చేశారో, యూరియా అవసరం ఎంత ఉందో తదితర విషయాలపై రైతుల మధ్యలో చర్చించేందుకు బిజెపి కిసాన్ మోర్చా సిద్ధంగా ఉందన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. రామగుండం కర్మాగారాన్ని ఆరు వేల కోట్లతో పునరుద్ధరించారన్నారు. యూరియా ఎంత కావాలో ఈ ప్రభుత్వానికి తెలియదని విమర్శించారు. రైతుల విషయంలో బిజెపి ప్రభుత్వానికి ఎవ్వరూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి పంటల బీమా పథకాన్ని నాడు కేసిఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని, గోబెల్స్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి.

### సైబర్ నేరాల పట్ల పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు ..

నల్లగొండ, ఆగస్టు,22 (అక్షర కలం )







సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పి రమేష్ గారు అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ గార్ల ఆధ్వర్యంలో యన్.జి కళాశాల విద్యార్థుల కు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ %ూూశ ఫీ×ాజుూ ఎఫ్టుఫ్యిజుూజు% లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ %ుజుూని టఅశ్రీవ% ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్.ఎమ్.ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి %చీజ్రా జూశీతీుశ్రీ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమ%శీ%లో సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

అక్షర కలం /ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని నాడు అబద్ధపు ప్రచారం చేశారు..గతంలో స్వయంగా నేను సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ లు చెక్ చేస్తే 12 గంటలు మాత్రమే ఇస్తున్నాం అని అన్నారు..కానీ 24 గంటలు అని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందికాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం.. వరి ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ నంబర్ వన్ గా ంది ఈ థర్మల్ ప్రాజెక్ట్ లో తాతల కాలం నుండి వచ్చిన భూమిని త్యాగం చేసిన వారు ఉన్నారు..వారి త్యాగాన్ని వెలకట్టలేంఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం..ఆ ప్రాంతంలో మెరుగైన రోడ్లు వేసుకోబోతున్నాం..ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నల్గొండలో నిర్మిస్తున్నాం..ఈ ప్రాంతంలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ను కోరుతున్న.తెలంగాణ రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారు.మీరు ఉద్యోగాలు ఇచ్చి,నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా..?మీరు ఇవ్వలేదు కాబట్టి..సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నాంఇప్పుడు ఉద్యోగం పొందిన వారు 10 నుండి 5గంటల వరకు జాబ్ లాగా ఉండకూడదు.భవిష్యత్ లో పొల్యూషన్ ను ఎదుర్కొనేలా ఇన్నోవేటివ్ గా ఆలోచించాలి..టెక్నాలజీ ఎంత పెరిగిన మానవ మేధస్సు అవసరం ఉన్నది.

### అదనపు పాయింట్స్







తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నల్గొండ జిల్లా, దామరచర్ల మండల్లోని వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(5%ఇ%800 మెగావాట్ల = 4000 మెగావాట్ల) ను నిర్మిస్తోంది.సూపర్-క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించిన ఈ బొగ్గు ఆధారిత ప్రాజెక్ట్ 2,800 ఎకరాలలో విస్తరించి ఉంది. తెలంగాణ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తులో విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ప్రస్తుతం, దేశవ్యాప్తంగా, మొత్తం 29,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 22 థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అతిపెద్దది. తెలంగాణకు ఇది ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద ప్రణాళిక చేయబడిన ఐదు యూనిట్లలో, రెండు యూనిట్లు ఇప్పటికే ప్రారంభించి దేశానికి అంకితం చేశాం. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. మిగిలిన మూడు యూనిట్లు త్వరలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించటానికి పనులు శరవేగం తో జరుగుతున్నాయి.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ భూమిని,ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందించటం జరిగింది. వారి త్యాగాలకు గుర్తింపుగా,టీజీ జెన్కో ఉపాధి అవకాశాలను కల్పించాలని నిర్ణయించింది. అందులో భాగంగా.. ఏప్రిల్ 4 తేదీ, 2025 న మొదటి విడతగా 112 మంది ఇల్లు కోల్పోయిన వారికి నియమాక పత్రాలు ఇచ్చుకున్నాం.



# పీఎం శ్రీ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### పీఎం శ్రీ పాఠశాలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్ధవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోనీ పీఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట బీజేపీ వర్తకసంఘం ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ కు సన్మానం



**నకిరేకల్ నియోజకవర్గం ఆగస్టు 22 / అక్షర కలం (ప్రతినిధి)**

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలో నూతనంగా ఎన్నికైన రామన్నపేట ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని బీజేపీ మండల నాయకులు, వర్తక వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సంఘంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశ్వర్, ఉపాధ్యక్షులు నోముల శంకర్, కోశాధికారి శివరాత్రి రమేష్ లను వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తారని, సమస్యల పరిష్కరించడంలో పత్రికలు ప్రధాన భూమిక పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్, బిజెపి జిల్లా నాయకులు కన్నెకంటి వెంకటేశ్వర చారి, కట్కూరి బిక్షం, కూనూరు సుధాకర్, సింధ%శీ% లింగయ్య, నకిరేకంటి సుదర్శన్, వహీద్, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్ వాడి భవన నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి...



**అక్షర కలం /తిరుమలగిరి సాగర్ మండలం**

తిరుమలగిరి సాగర్ మండలంలోని నెల్లికల్ లో శుక్రవారం నాడు నూతన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ఏర్పాడి 2సం "కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని ,నెల్లికల్ లిఫ్ట్ పనులు గానీ, నెల్లికల్ లిఫ్ట్ క్రింద రైతులకు భూమి కోల్పోయిన వారికి 1ఎకరానికి సుమారు 24లక్షల రూపాయలు ఇచ్చామన్నారు.అదేవిధంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డు, సన్న బియ్యం, భూసమస్యల పైన పైలేట్ ప్రాజెక్ట్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్,జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి సాగర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్,భగవాన్ నాయక్, మండల నాయకులు మేరావత్ మునినాయక్, శ్రీనివాస్ గౌడ్, భీలు నాయక్, జబ్బార్, బాలు నాయక్, శర్మన్, కొండల్, బిక్కు నాయక్, శౌరి నాయక్, పాండు రంగా, తారాసింగ్,పాండు నాయక్, సక్రు, రమేష్, రాజు సూరి, సక్కా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ధర్మారెడ్డి కాలువ ద్వారా నీటిని అందిస్తాం: ఎమ్మెల్యే వేముల వీరేశం

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..

**చిట్యాల, ఆగస్టు 22, అక్షర కలం ప్రతినిధి**

ధర్మారెడ్డి పల్లి కాల్వ పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్వరలోనే రైతులకు సాగునీటిని అందిస్తానని నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలో ని వట్టిమర్తి, సుర్కంటి గూడెం గ్రామాల్లో జరిగిన పనుల జాతర పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్గొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో పలు మండలాలలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు పారిశుద్ధ్య విద్య మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన%శీ%గా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణానికి మరియు సుర్కంటి గూడెం నుండి 65 వ జాతీయ రహదారి వరకు 84 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వట్టిమర్తి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామన్నారు. చిట్యాల మండల రైతాంగానికి సాగునీరు అందించే ధర్మారెడ్డి కాల్వను త్వరలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కాల్వ పెండింగ్ పనులను స్వయంగా పరిశీలించానని త్వరలోనే కాలువ ద్వారా నీటిని అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, 1955 భారత మొదటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్ డ్యాం నేటి వరకు దెబ్బ తినలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళ్లేశ్వరం ప్రాజెక్టు 3 సంవత్సరాలో నే కూలిపోయిందని గత ప్రభుత్వం 8లక్షల కోట్లు అప్పులు చేశారని, నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల ఆగస్టు 22 / అక్షర కలం (ప్రతినిధి)**

చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు మరియు పాలకవర్గ సభ్యులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన 108 లీటర్ల ఆవుపాలతో అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సిఐ నాగరాజు డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య గుడిపాటి లక్ష్మీనరసయ్య, ఎద్దులపురి కృష్ణ, పాటి మాధవరెడ్డి, హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, జిట్ట రవి, ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, జిట్ట సాయిలు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాంట్రాక్టర్ మృతి.....



**అక్షర కలం /ప్రతినిధి:**

నల్గొండ మున్సిపాలిటీ కాంట్రాక్ట్ వర్కర్ కోటగిరి శేఖర్ గారు ఈ రోజు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.అతని పార్థివ దేహాన్ని నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మలమోహన్ రెడ్డి ఈరోజు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఅనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మామిడి కార్తీక్, మున్సిపల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు: - తుమ్మల యుగంధర్

### మంత్రివర్యులు తుమ్మల క్యాంప్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పంపిణీ

### పాల్గొన్న తుమ్ముల యుగంధర్ , కమర్తపు మురళీ , దొడ్డ అశోక్ , ఏఎంసి చైర్మన్ హనుమంతరావు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ నాయకులు మన తుమ్మల యుగంధర్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లోని 7వ డివిజన్ %ఒ% 22వ డివిజన్ కి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఏఎంసి చైర్మన్ హనుమంతరావు తుమ్మల యుగంధర్ , కార్పొరేటర్ కమర్తపు మురళీ కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతు నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు లేని డివిజన్%ఒ%గ్రామం ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తుంపల కృష్ణమోహన్, పర్వత శ్రీను, రమేష్, ఝాన్సీ , లక్ష్మీ నారాయణ, చింతల ఉపేందర్, ఫరీద్ ఖాదర్, గొడుగు రమాదేవి, సాయి , కోటయ్య రాజు, మండల పుల్లయ్య, నరేష్, పొదిళ్ళ బిక్షం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**మంగపేట, ఆగస్టు 22 ( అక్షర కలం ) :**

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు. మండల కేంద్రమైన మంగపేటలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. మంగపేటలోని మంగపేట జడ్పీ స్కూల్ కాంప్లెక్స్ లోని ఎంపీపీఎస్ పాఠశాల, జడ్పీ పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో క్లాసు రూమ్ లను, డైనింగ్ హాలును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకుని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో జిల్లా అధికారులచే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. తనిఖీలు చేపట్టినప్పుడు ఉద్యోగులు అందుబాటులో లేకపోయినా, హాస్టల్ లో మెనూ అమలు చేయకపోయినా, సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కు సంబందించిన రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును , ల్యాబ్ టెక్నీషియన్ గదిని, డెలివరీ రూమును, మందుల నిలువలు గదిని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్ద కెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వల గదులను పరిశీలించి, వైద్య సేవలకు సరిపడా మందులు, ఎమర్జెన్సీ మందుల నిల్వలను ఉంచుకోవాలని, లేని ఎడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని, జ్వరంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ, ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని విద్యార్థుల వసతి గృహాలలో, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, గ్రామాలలో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు, గ్రామాలలో అమలు తీరును వైద్యాధికారులు, సూపర్వైజర్స్ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీఓ పొదిల్ల శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ తుమ్మ స్వప్నిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ , పద్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో దుమ్ముగూడెం మండలం

## మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



అక్షర కలం /భద్రాచలం

ఈరోజు దుమ్ముగూడెం మండలం లో తూరుబాక గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో తూరుబాక దగ్గర ఉన్న బ్రిడ్జిని త్వరగా పూర్తిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా తురుబాక దగ్గర ఉన్న బ్రిడ్జిని సందర్శించి మాట్లాడుతూ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా వెంకటాపురం చర్ల,దుమ్ముగూడెం,భద్రాచలం వరకు ప్రధాన రహదారి ఇసుక లారీలు తిరగడం వలన ప్రధాన రహదారి పూర్తిగా పాడైందని ఆ రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇసుకకు విపరీతంగా పరిమిషన్లు ఇచ్చిన ప్రభుత్వం పాడైన రోడ్లను మాత్రం బాగుచేయడానికి నిధులు కేటాయించట్లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు, ప్రతి మూడు సంవత్సరాలకోసారి రోడ్లు బాగు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు, అదేవిధంగా ఈరోజు తూరుబాక రామకృష్ణాపురం బండారు గూడెం గ్రామల పరిధిలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గోదావరి ముంపులో మునిగి సుమారు 70 ఎకరాలు పాడైపోయినటువంటి పత్తి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రైతులందరికీ సబ్సిడీ ద్వారా ఇప్పటికే పంటలు మునిగి ఇబ్బంది పడుతున్న రైతులందరికీ ఎరువులు కట్టలు అందించాలని అన్నారు, దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రజలు సమస్యలు పరిష్కారం కావడంలేదని మొండిరేగల రోడ్డు వెంటనే మరమ్మత్తులు చేయాలని ఈ రోడ్డు ఆర్లగూడెం సింగవరం పావులూరిపేట. గంగవరం బండారుగూడెం రామకృష్ణాపురం. తూరుబాక అనేక గ్రామాలకు ఈ రహదారి ఉపయోగపడుతుందని ఈ రోడ్డుకి వెంటనే నిధులు కేటాయించాలని ఇంకా అనేక అంతర్గత రోడ్లు లేకపోవడం వలన ప్రజలు ఈ వర్షాకాలంలో నడవడానికి ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంజూరు చేయాలని గుర్తు చేశారు, అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్లు ద్వారా ప్రతి గ్రామానికి మంచినీళ్లు సౌకర్యం కల్పించాలని అన్నారు ఈ సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య కొర్సా చిలకమ్మ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, బొల్లి సాయిబాబు, పాయం సీతారామయ్య, కుంజా చిన్నబ్బి, సోంది పాల్గొన్నారు.

# దుమ్మ గూడెం మండలం లో సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షర కలం/ భద్రాచలం

దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణాలు మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మరియు మండల నాయకులు సమన్వయంతో కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడామే లక్ష్యంగా పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి బారీగా వరద ప్రవాహం...

# శ్రీశైలం డ్యాం నుంచి 4,02,690 క్యూసెక్కుల ఇన్ఫ్లో...

అక్షర కలం /ప్రతినిధి :

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం భారీగా పెరగడంతో దిగువన ఉన్న అన్ని ప్రాంతాలలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగింది. మత్స్యకారులు చాపల వేటకు వెళ్ళవద్దని ,పశువుల కాపర్లు నది ప్రవాహం వద్దకు వెళ్ళవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సాగర్ డ్యాం 26 గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి 3,54,120 క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం డ్యాం కు వరద ప్రవాహం భారీగా రావడంతో శ్రీశైలం డ్యాం 10 గేట్లు 18 ఫీట్ల మేర ఎత్తి నీటిని నాగార్జునసాగర్ జలాశయం కు విడుదల చేస్తున్నారు. గత వారం రోజుల నుండి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం భారీగా రావడంతో 26 గేట్లు ఎత్తి నీటిని దిగివకు విడుదల చేస్తున్నారు. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో సాగర్ జలాశయంలో జాలి ట్రిప్ లు నిర్వహిస్తున్నారు.

**నాగార్జున సాగర్ నీటి సమాచారం :-**

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 583.40 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 292 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 30,450 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,019 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 6,401 , ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటినీ ,డ్యాం 26 గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి 4,28,834 క్యూసెక్కుల నీటినీ ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 4,02,690 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 4,02690 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు...



# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి...

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొరకై పనుల జాతర: నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



అక్షర కలం /పెద్దవూర

నల్గొండ జిల్లా,పెద్దవూర మండలం పరిధిలోని పనుల జాతర సందర్భంగా పెద్దగూడెం గ్రామంలో సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కొరకై పనుల జాతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ప్రతి గ్రామానికి గ్రామపంచాయతీ భవనం ఒక కేంద్ర బిందువుగా ఉంటుందని, గ్రామ పంచాయతీ భవనం గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాలు తీర్చే దిశగా గ్రామపంచాయతీ కార్యాలయం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గ్రామస్థాయిలో మౌలిక వసతుల కలపనతో గ్రామాల అభివృద్ధినీ వేగవంతం చేయడమే. ఇప్పటికే ఎన్నో గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించామన్నారు. గ్రామపంచాయతీ భవనా త్వరితగతిన పూర్తిచేసి ప్రజాసేవలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం వందరోజులు పూర్తిచేసిన ఉత్తమ ఉపాధి కూలీలకు ఎం పి డబ్ల్యూ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి , హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి , మండల ఎంపీడీవో ఉమాదేవి,పంచాయతీరాజ్ ఏఈ ప్రణయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరోజిని అనాధాశ్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదానం



అక్షర కలం/ భద్రాచలం

భద్రాచలం....మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినం సందర్భంగా భద్రాచలం మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్,చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు సరోజిని అనాధాశ్రమం లోని 150 మంది అనాథలు,వృద్ధులకు అన్నదానం చేశారు.చలన చిత్ర రంగంలో ఒంటరిగా వచ్చి అందరిలో నిలబడి తన కుటుంబానికే ఆసరాగా కాకుండా యావత్ భారత దేశంలో ఉన్న చిరంజీవి అభిమానులకు అండగా నిలిచిన,నిలుస్తున్న చిరంజీవి అందరికీ ఆదర్శమని చిరంజీవి అభిమాన సంఘాలు తెలిపారు.రజనీ టాప్ తాళ్లపూడి రాము,ఆయుర్వేదిక్ శ్రీనివాస్,ఆదిబాబు,పోకల శ్రీనివాస్ ,సురేష్ ,నాగు,అశోక్,గోపి,మంగరాజు, చినబాబు,ఇంకా అభిమానులు సరోజినీ అనాధాశ్రమం లో చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు....



# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తి , శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది . ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా సాంప్రదాయంతో ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా విభాగ అధ్యక్షులు శ్రీ దేవాకి వాసుదేవరావు ప్రసంగిస్తూ ప్రతి తల్లి తన కుటుంబానికి గురువుగా మారి మంచి విలువలను నాటి సమాజాన్ని సుసంస్కృతంగా తీర్చిదిద్దాలని సూచించారు . పూజా కార్యక్రమాన్ని సంపూర్ణ సంప్రదాయ పద్ధతిలో పూజారి శ్రీ శ్రీధర శర్మ నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఇలాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులు మరియు సమాజంలో దేశభక్తి , భారతీయ సంస్కృతిని పెంపొందిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ రామకృష్ణ విద్యాలయం అని అన్నారు . అనంతరం విభాగ కార్యదర్శి శ్రీ కరవది వెంకట శ్రీనివాసరావు , పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి దేవాకి రూపావతి హాజరై వ్రతంలో పాల్గొన్న స్త్రీమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు . భక్తి , ఆధ్యాత్మికత , సాంప్రదాయ సౌరభాలతో కూడిన ఈ వ్రత మహోత్సవంలో సమృద్ధి , శాంతి , సౌభాగ్యం కోసం స్త్రీమూర్తుల సమూహ ప్రార్థనలు ప్రతిధ్వనించాయి . అలాగే శ్రీమతి కొంపెర్ల సురేఖ , శ్రీమతి కరి స్వర్ణలత , శ్రీ యాచా రామకృష్ణరావు కూడా కార్యక్రమానికి విచ్చేశారు . 130 మందికి పైగా మాతృమూర్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని విజయవంతం చేశారు .

# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి జి నిర్మల.....

హైదరాబాద్,ఆగస్టు,22 (అక్షర కలం )

తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీ వి లచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన లక్ష్యంగా అన్ని జిల్లాల్లో ఉద్యోగుల ఉపాధ్యాయుల చైతన్య యాత్రకు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్తి మద్దతు తెలియజేస్తుంది. అంతేకాకుండా సెప్టెంబర్ ఒకటో తారీఖున జరగనున్న పెన్షన్ విద్రోహ సభకు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తున్నది. పాత పెన్షన్ అనేది ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క రాజ్యాంగబద్ధమైన హక్కు ఎందుకంటే దేశంలోని ఎమ్మెల్యేలు ఎంపీలు అందరు కూడా ఐదారు సంవత్సరాలు సేవలందించి పెన్షన్ పొందుతున్నారు, కానీ 35 నుంచి 40 సంవత్సరాలు ప్రజలకు సేవలందించినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ నిరాకరించడం చాలా దారుణం. నేటి సమాజంలో వృద్ధాప్యంలో పెన్షన్ లేకుండా జీవించడం చాలా కష్టం. ఇట్టి విషయాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ గమనించి తమ పెన్షన్ కోసం తప్పకుండా పోరాటం చేయాలని శ్రీ లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఉద్యోగ జేఏసీకి మద్దతిచ్చి పాత పెన్షన్ సాధించుకోవాలని పిలుపునిస్తుంది. సంఘ అధ్యక్షురాలు డాక్టర్ జి నిర్మల గారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతృత్వం అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ కూడా పాత పెన్షన్ అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి గుర్తు చేస్తున్నారు. న్యాయమైన ఈ డిమాండ్ ను తప్పకుండా పరిశీలించి పరిష్కరిస్తారని ఆశాభవంతో ఉన్నట్టు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి జి నిర్మల గారు పేర్కొన్నారు.



# యూరియాను అందించాలని కోరుతూ... - 24గంటల రిలే నిరాహార దీక్ష చేపట్టిన... - సామాజిక కార్యక ర్త, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

అక్షర కలం, ప్రతినిధి :



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం కోహెడ మండలం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో గత నెల రోజులు గా రైతులు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటస్టేడ్ ఎమ్మెల్సీ రైతు పిడిశెట్టి రాజు తన వ్యవసాయ క్షేత్రం వద్ద 24గంటల రిలేదీక్ష పట్టారు...ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...యూరియా కోసం చెప్పులు, పాసుబుక్కులు క్యూ లైన్లో పెట్టి రైతులు ఇలా ఎండలో పడుకున్న పోటోలు తెలంగాణ రైతులు దుస్థితి ని ఒక్కసారి చూడాలని సీఎంఏనుముల రేవంత్ రెడ్డి రైతుల సమస్యలపై యూరియా కొరత పై దృష్టి సారించాలి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. యూరియా కొరత లేదంటూ జిల్లా కలెక్టర్లు పత్రిక ప్రకటనలు ఇస్తూ.. రైతుల ముందు ఇంకా ప్రభుత్వంపై చులకన భావం ఏర్పడే విధంగా చేస్తున్నారు.యూరియా కొరత మీద సీఎం పర్యటన చేసి కేంద్ర ప్రభుత్వంతో.. మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు.ఏ ప్రభుత్వమైనా ఎవరితో పెట్టుకున్న పర్వాలేదు కానీ రైతులతో పెట్టుకున్న.. వారిని ఇబ్బంది పెట్టిన... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరుగుతుందని రాజు పేర్కొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు: 22 (అక్షర కలం )

శుక్రవారం చివ్వేంల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ హెచ్ ఎస్ పదవతరగతి విద్యార్థులకు జరుగుతున్న బయో సైన్స్ సబ్జెక్టు ను డిజిటల్ భోధన పద్దతిలో విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చుని విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి అదనపు తరగతులు నిర్వహించాలని, విద్యార్థులు మంచిగా చదివి,మంచిగా రాయటం ప్రాక్టీస్ చెసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు.తదుపరి భవిత కేంద్రం సందర్శించి సైగలతో అంకెలు,కలర్స్ మ్యాచింగ్ లను విద్యార్థులతో చేపించారు.తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా



సోని అనే లబ్దిదారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వారికి ఇసుక ఉచితంగా అందజేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులను గుర్తించి వారికి మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయం లో భూ భారతి ఆర్జీలపై తహసిల్దార్ తో సమీక్షించారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఎ యన్ సి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ డి డి వివరాలు, ఇప్పటి వరకు ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ భవానిని అడిగారు. ఈ డి డి క్యాలెండర్ ను పీహెచ్సీలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు.తహసీల్దార్ ప్రకాష్, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని,ఆయుష్ డాక్టర్ పార్థ సారథి,ప్రధానోపాధ్యాయురాలు కళారాణి, భవిత కేంద్రం ఇంచార్జి పద్మ,ఉపాధ్యాయులు, అధికారులు,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..






నల్గొండ, ఆగస్టు 22 ( అక్షర కలం )

నాగార్జున కళాశాల ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్, ఎన్ సిసి మరియు పీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగినది. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి రమేష్, సైబర్ క్రైమ్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ టి లక్ష్మీనారాయణ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పి మద్దిలేటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జీ రమేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఈ సైబర్ నేరాలలో మొబైల్ సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. మొబైల్ సైబర్ నేరాలలో మాల్ వేర్, అవాంఛిత ,యాడ్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.సైబర్ క్రైమ్ డిప్యూటీ చీఫ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ పెరిగిన టెక్నాలజీతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతూ ప్రైవేటు ఉద్యోగులు ,వ్యాపారులు, ఉద్యోగులు, యువకులు వృద్దులు, విద్యార్థులను మోసం చేస్తూ ఆన్ లైన్ సైబర్ నేరాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాలలో తెలంగాణ 10వ స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ ఫోరం ట్రస్ట్ ఫౌండర్ హెచ్ దయానంద, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, పీస్ ఫోరం సభ్యులు అశోక్ వర్ధన్, యన్ సి సి కేర్ టేకర్ సి ఎచ్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య, ఎం వెంకటరెడ్డి, డాక్టర్ ఏ మల్లేశం డాక్టర్, బొజ్జ అనిల్ కుమార్, కే శివరాణి ,ఎం సావిత్రి బోధన, బోధనేతర సిబ్బంది ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎన్సిసి కాడేట్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ






## ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి.

నల్లగొండ, ఆగస్టు,22 (అక్షర కలం )

నల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి సిఐ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకుని, రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి, మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే



బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, వారి పట్ల తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ, దొంగతనాల నివారానికి స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి, గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, యస్.బి సీఐ రాము, యస్ఐలు గోపాల్ రావు, సైదులు, సతీష్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# మార్వాడి హటావో తెలంగాణ బచావో ర్యాలీ.

అక్షర కలం, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి కేంద్రంలోమార్వాడి హటావో తెలంగాణ బచావో జేఏసీ పిలుపుమేరకు కొండమల్లేపల్లి వ్యాపార సంఘ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గో బ్యాక్ మార్వాడి అంటూ వివిధ వర్తక సంఘ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . గో బ్యాక్ మార్వాడి నినాదం ద్వారా తెలంగాణ ప్రజల వ్యాపారాన్ని వ్యాపారంగాన్ని ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు మాత్రమే గో బ్యాక్ మార్వాడి.మార్వాడి వాళ్ళు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తూ తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క సొమ్మును వాళ్ల రాష్ట్రానికి తరలిస్తూ నకిలీ నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తూ మదమెక్కిన మాటలతో సామాన్య ప్రజలను చులకనాగా చూడడమే కాకుండా వాళ్లపై ప్రశ్నిస్తే దాడులకు కొన్నిచోట్ల దిగుతున్నారు .అది కాకుండా తెలంగాణ ప్రజలను వ్యాపారస్తులను తాగుబోతులంటూ తిరుగుబోతులంటూ హేళనగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల పట్ల అండగా నిలిచి తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు విద్యావంతులు ఆలోచన మేరకు గో బ్యాక్ మార్వాడి అన్న నినాదానికి ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండ జిల్లాలో కొండమల్లేపల్లి పట్టణంలో నిరసనను వ్యాపార సంఘాలు వివిధ కుల వృత్తుల వాళ్ళు తమ యొక్క వ్యాపారాన్ని తన కులవృత్తులను కాపాడుకోవడానికి ఈ యొక్క నిరసనల ద్వారా గో బ్యాక్ నినాదంతో దానికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.




# ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు



ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు.అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ



అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల



ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు .గ్రామంలో సమస్యలు, పారిశు ద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని కష్టాలే..





హుస్నాబాద్, ప్రతినిధి: ఆగస్టు, 22 (అక్షర కలం )

మంత్రి గారి ఇలాక లో బిందెలతో నీళ్ల కోసం ఎదురుచూస్తున్న కాలనీవాసులు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీరు రాకపోవడంతో మూడు రోజులుగా ఇబ్బంది పడుతున్నారు కాలనీవాసులు. పొద్దున్నే లేచి బిందెలు బయట పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. రోజు మొత్తంలో ఒక ట్యాంకర్ పంపించి మనిషికి మూడు బిందెలుగా పోస్తే అవి మాకు సరిపోవడం లేదు అని వాపోతున్నారు. అధికారులకు చెబితే పట్టించుకోవడం లేదని రెండు మూడు రోజులుగా ఇంటి నుంచి బయటకు వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు స్కూలుకు వెళ్లాలన్న వాటర్ లేవని వెళ్లడం లేదంటున్నారు కనీసం వాష్ రూమ్ వెళ్లాలన్నా కూడా వెళ్లలేకపోతున్నామంటున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పట్టణం నుంచి దూరంగా కట్టించడం వల్ల సరైన వసతులు లేక మున్సిపాలిటీకి మూడు కిలోమీటర్ల దూరం ఉండడంవల్ల ఆటో సౌకర్యం లేక బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. కాలనీలో సరియైన లైట్లు సరిగా లేకపోవడం వల్ల ఇంటి నుంచి బయటికి వెళ్లాలంటేనే భయంగా ఉంటుంది అని అంటున్నారు రాత్రి వేళలో పాములు ఎలుగు బంట్లు తిరుగుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదు అంటున్నారు. మాకు సరైన వసతులు కల్పించాలని మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారిని కోరుకుంటున్నాం అంటున్నారు.

# కులాంతర వివాహం చేసుకున్నాడని సామూహికంగా బహిష్కరించడం.....



చిట్యాల, ఆగస్టు :22 ( అక్షర కలం )

దళితుడు కులాంతర వివాహం చేసుకున్నాడని కారణంగా సామూహికంగా బహిష్కరించడం అత్యంత అన్యాయం అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున తీవ్రంగా ఖండించారు. చిట్యాల మండల కేంద్రంలో ఒక దళిత యువకుడు బీసీ యాదవ కులానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నారనే కారణంతో, యాదవులంతా కలిసి గ్రామ సభ పెట్టి దళితులను డప్పు కొట్టడానికి మరియు కూలీకి పిలవకూడదని, డ్రైవర్లుగా తీసుకోకూడదని తీర్మానం చేసి కాగితం రాసి సంతకాలు చేయడం బహిరంగంగా బహిరంగపరచడం సామూహికంగా బహిష్కరించడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నాగార్జున మాట్లాడుతూ:స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు పైగా గడిచినా కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటు. గత పది రోజులుగా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యం. ప్రస్తుతం చిట్యాలలో అలజడి వాతావరణం నెలకొందిబీ దళితులు ప్రాణభయంతో ఉన్నారు. దళిత యువకులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని, తలలు పగలగొట్టారు, తీవ్రంగా దౌర్జన్యం జరిగిందని తెలిపారు. దళితులపై జరిగిన ఈ దౌర్జన్యం, అవమానం, సామూహిక బహిష్కరణపై బాధ్యులైన వారిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని చిట్యాల ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఒంటెపాక కృష్ణ, చిట్యాల మండల కార్యదర్శి బొడ్డు బాబురావు, ఎల్లేష్, జిట్ట మల్లేష్, వెంకటేశ్వర్లు, రమేషు, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరిన బిజెపి నాయకులు అరెస్ట్...

అక్షర కలం :ప్రతినిధి

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో శుక్రవారం నాడు భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరిన నాగార్జున సాగర్ బీజేపీ టౌన్ అధ్యక్షులు ఎర్రబోయిన రాజు, బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాందాస్, బీజేపీ జిల్లా మెంబర్ ఆఫ్ కౌన్సిలర్ గణేష్ తంగా రాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు రమణయ్య, తదితరులుఅరెస్ట్ చేయడం అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజల తరఫున పోరాటానికి సేవ్ హైదరాబాద్ అనే నినాదంతో సెక్రటేరియట్ బయలుదేరిన మమ్మల్ని అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఖండించారు.



# “పనుల జాతర”

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,ఆగస్టు, 22 ( అక్షర కలం )

ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెల్లో ప్రగతికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా చివ్వెం ల మండలం కేంద్రంలో “పనుల జాతరను” ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ 2 వ వార్డు లో వడ్డేపల్లి రాములు అనే లబ్ధిదారు సుమారు 78500 వేల రూపాయల వ్యయంతో నిర్మించుకున్న పశువుల పాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారు







వడ్డేపల్లి రాములుతో మాట్లాడుతూ పశువులపాక నిర్మించుకునేందుకు ఎంత ఖర్చు అయిందని? ఎన్ని రోజులు పట్టిందని? పశువులు ఎన్ని ఉన్నాయని? పాలు ఎక్కడ అమ్ముతున్నారని? ఎంత ధర వస్తుందని ?ఒక్కో పశువు ఎన్ని పాలు ఇస్తున్నదని ?తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా తనకు 3 పాడి ఆవులు ఉన్నాయని ,ప్రతిరోజు ఉదయం 6 ,సాయంత్రం 6 లీటర్ల పాలు ఇస్తున్నాయని, 80 రూపాయలకు లీటర్ చొప్పున అమ్ముతున్నామని రాములు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కాగా ఈ పశువులపాక నిర్మాణంలో భాగంగా రాములు కుటుంబానికి కూలి కింద 12864 రూపాయలు జమ కాగా, మెటీరియల్ కంపోనెంట్ కింద 65,595 రూపాయలు మంజూరు కావడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ బి ఐ పక్క వీధిలో ఉన్న ఎలుక ప్రమీల అనే లబ్ధిదారు నిర్మించుకోనున్న పశువుల పాక పనులకు శంకుస్థాపన చేశారు. పశువుల పాక పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేసుకోవాలని సూచించారు. పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న వాన నీటి సంరక్షణ కట్టడం పనులను ప్రారంభించారు. వారంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో సోక్ పిట్ నిర్మాణాన్ని చేపట్టాలని, నీరు వచ్చి చేరే ప్రదేశంలోనే సోక్ పిట్ నిర్మించాలని కలెక్టర్ సూచించారు . తహసిల్దార్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు గాను జాతర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, వాళ్లకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తిగత సోక్ పిట్లు,ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పశువుల పాకలు, ఉద్యాన మొక్కల పెంపకం వంటి పనులను చేపట్టడమే కాకుండా, గతంలో చేపట్టిన పనులను ప్రారంభం చేయడం జరుగుతున్నదని తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మౌలిక సదుపాయాలైన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్వాడీలు, శానిటేషన్, వ్యక్తిగత సోక్ పిట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రజల జీవనోపాదుల మెరుగునకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులన్నిటిని గ్రామాలలో పండుగ వాతావరణం లో ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల తో పాటు,ఎంపీడీవోలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ కార్యదర్శులు అందరూ మంజూరైన పనులకు గ్రౌండింగ్ చేయించడం జరుగుతున్నదని, ఈ అన్ని అంశాలపై ఇదివరకే వీరందరికీ శిక్షణ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ డి ఓ వీ.వి. అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల ఉన్నారు.

# నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్....







హుస్నాబాద్,ఆగస్టు: 22 ( అక్షర కలం )

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల తో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు %డ% 12 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.. తీగలకుంట పల్లె నుండి శ్రీరాములపల్లి వరకు 1.5 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు తీగల గుట్టపల్లి లో బస్వరాజు రామచంద్రం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం గడప కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు..కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి అడిషనల్ కలెక్టర్, గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ వాసి వంగూరి విజయలక్ష్మి కి డాక్టరేట్...



నల్లగొండ,ఆగస్టు :22 ( అక్షర కలం)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన రిటైర్డ్ ఎమ్మార్వో వంగూరి కోటయ్య, సామాజిక సేవ కర్త జయమ్మ ల కుమార్తె వంగూరి విజయలక్ష్మి ప్రస్తుత సందర్భంలో తాత్విక దృక్పథంలో నైతికత, విలువల క్షీణత %-% ఒక తాత్విక విశ్లేషణ” అనే అంశంపై పరిశోధన చేసి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చ్ (%×జూ=%) మరియు ఒస్మానియా విశ్వవిద్యాలయం స్కాలర్‌గా తన పిహెచ్.డి విజయవంతంగా పూర్తిచేశారు. పీహెచ్డీ పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు, ఇస్రో ఛైర్మన్ నారాయణన్ గారు, మరియు ఒస్మానియా వీసీ గారి సమక్షంలో ఈ డాక్టరేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ లో పొందిన మానవీయ బోధనలు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విలువలు సేవా భావన ఈ పరిశోధనకు ప్రేరణగా నిలిచాయని తన పరిశోధనలో విద్యా యువత వృత్తులు మతం రాజకీయాలు ఇతర రంగాల్లో నైతికత విలువల క్షీణిత ను విశ్లేషిస్తూ వాటి పునర్నిర్మాణానికి అవసరమైన మార్గాలను రూపొందించడం ఈ పరిశోధనకు ప్రాణంగా నిలిచిందని అన్నారు. తన శోధనాధికారి ప్రొఫెసర్ టి. కృష్ణరావు , తత్వశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డా. సిహెచ్. వంశీధర్ సమక్షంలో డిగ్రీ స్వీకరించటం మరింత ప్రత్యేకత కలిగించిందని పేర్కొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955